# వాస్తవం డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శనివారం 29.11.2025







## తెలంగాణ వచ్చుడో

# కేసీఆర్ సచ్చుడో

## నలుదిక్కులను ఏకం చేసిన రోజు



తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు సాగిన కేసీఆర్ ఆమరణ దీక్ష దిగంతాలను ఏకంచేసింది. స్వరాష్ట్ర చరిత్రలో అజరామరఘట్టంగా నిలిచిపోయింది.

- కేసీఆర్ ఆమరణ దీక్షకు నేటితో 16 ఏండ్లు పూర్తి
- 11 రోజుల కఠోర దీక్షకు దక్కిన 'ప్రత్యేక' ఫలం
- నేడు దీక్షాదివస్‌కు ఊరూరా బీఆర్ఎస్ ఏర్పాట్లు

9



### బ్యాంకు పరిధిలోని

# కోర్టులోనే చెక్ బౌన్స్ కేసు

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**



**న్యూఢిల్లీ:** చెక్ బౌన్స్ కేసును ఫిర్యాదుదారు తన బ్యాంకు ఖాతాను నిర్వహిస్తున్న బ్యాంకు శాఖ ఏ న్యాయస్థానం పరిధి లోకి వస్తుందో, అదే న్యాయస్థానంలో మాత్రమే దాఖలు చేయాలని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. చెక్ బౌన్స్ అయినపుడు నెగోషబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881లోని సెక్షన్ 138 ప్రకారం కేసును దాఖలు చేయ వలసిన న్యాయస్థానం అధికార పరిధి గురించి వివాదం ఉత్పన్నమవుతుండటం సాధారణ విషయం. చెక్ బౌన్స్ కేసులో ట్రాన్స్‌ఫర్ పిటిషన్లపై విచారణ సందర్భంగా జస్టిస్ లు జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈ సమస్యను పరిష్కరించింది. అకౌంట్ పేయీ చెక్కు బౌన్స్ అయినపుడు సెక్షన్ 138 ప్రకారం దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపే అధికార పరిధి ఆ పేయీ తన ఖాతాను నిర్వహిస్తున్న బ్యాంకు హెూం బ్రాంచ్ ఏ కోర్టు అధికార పరిధిలో ఉంటుందో, అదే న్యాయస్థానం విచారణ జరపాలని వివరించింది.

## ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి

### 3 వేల మందిని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తున్న ప్రభుత్వం

### ప్రముఖులకు సీఎం రేవంత్ పేరిట లేఖలు



హైదరాబాద్ : 'రండి.. ఉజ్వల తెలంగాణలో పాలుపంచుకోండి' అనే నినాదంతో ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తోంది. డిసెంబరు 8, 9 తేదీల్లో నగర శివార్లలోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ సదస్సు నిర్వహణకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్ చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ అంతర్జాతీయ సదస్సు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. దేశ విదేశాలకు చెందిన దాదాపు 3వేల మంది ప్రముఖులను ప్రభుత్వం ఈ సదస్సుకు ఆహ్వానిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నారు. బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్, ట్రంప్ మీడియా, టెక్నాలజీ గ్రూప్ డైరెక్టర్ ఎరిక్ స్విడర్, పారిశ్రామిక దిగ్గజం ఆనంద్ మహీంద్ర, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజవంశీకులు, వివిధ కంపెనీల అంతర్జాతీయ స్థాయి సీఈవోలు సదస్సుకు హాజరు కానున్నారు. ఆహ్వాన లేఖలను ప్రభుత్వం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరిట పంపిస్తోంది.

# దీక్ష పేరుతో నాటకం

### కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

### టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 28:**

తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన దీక్షపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదన్నారు. దీక్ష పేరుతో కేసీఆర్ ఎనిమిది రోజులు ఫ్లూయిడ్స్ తీసుకున్నారని.. దీక్ష పేరుతో కేసీఆర్ నాటకం చేశారని ఆరోపించారు. కేసీఆర్ దీక్ష చేసిన సమయంలో డాక్టర్స్ ఇచ్చిన రిపోర్టులను కేటీఆర్‌కు పంపుతామని పీసీసీ చీఫ్ అన్నారు. కేసీఆర్ దీక్షతో తెలంగాణకు వచ్చింది ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో చనిపోయింది ఎస్సీ, ఎస్టీ, బీసీ బిడ్డలని తెలిపారు. కేసీఆర్ దీక్ష విరమిస్తే విద్యార్థులు పోరాటాన్ని కొనసాగించారని అప్పటి సంగతులను గుర్తుచేశారు.విద్యార్థుల ఆవేదన చూసి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కిరోసిన్ పోసుకున్న హరీష్ రావుకి అగ్గిపెట్టె దొరకలేదా అని ప్రశ్నించారు. ఫ్లూయిడ్స్ తీసుకుని ఐరోమ్ షర్మిల 16 ఏండ్లు దీక్ష చేశారన్నారు. ఉనికి కోల్పోయిన బీఆర్ఎస్ కోట్లాది రూపాయలతో దీక్షా దివాస్ చేస్తోందని విమర్శించారు. తెలంగాణ కోసం దీక్ష చేసినట్లు కేసీఆర్ నాటకం ఆడారని.. ఇప్పుడు దీక్షా దివాస్ పేరుతో మళ్ళీ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీక్షా దివాస్‌ను పక్కన పెట్టి సోనియా గాంధీకి పాలాభిషేకాలు చేయాలని హితవుపలికారు. తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని కేసీఆర్ భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముగిసిన అధ్యాయమని కేసీఆర్‌కు అర్థమైందని.. అందుకే ఆయన బయటకు రావడం లేదంటూ కామెంట్స్ చేశారు.బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కోర్టుకు వెళ్తామన్నారు. ఇంద్రా సహానీ, కృష్ణమూర్తి కేసులను ఛాలెంజ్ చేస్తామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశం ముగిసిపోలేదని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపు కోసం అడ్డు పడుతోంది బీజేపీ అని ఆరోపించారు. ఈ విషయంపై బీసీ నాయకులు.. బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల ఇండ్లకు వెళ్ళి ప్రశ్నించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై మాట్లాడాలని ఎంపీలకు విన్నవించినట్లు తెలిపారు. హిడ్మా, గణపతి ప్రజాసేవ కోసం త్యాగం చేశాని పీసీసీ చీఫ్ అన్నారు. లొంగిపోదామని వచ్చే మావోయిస్టులకు అవకాశం ఇవ్వాలన్నారు. లొంగిపోదాం అనుకునే మావోయిస్టులు తెలంగాణకు రావచ్చని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ వాళ్లు మతం పేరుతో విషం నింపుతున్నారని మండిపడ్డారు. మతాల పేరుతో చిచ్చు పెట్టినన్ని రోజులు ఇండియా ముందుకు పోదని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రభుత్వం పూలే దంపతుల విగ్రహాలను వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయాలి

బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్

వాస్తవం : వేములవాడ



వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశా జ్యోతిగా, స్త్రీలకు చదువును అందించడం కోసం పూలే తన భార్యనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని,సమాజంలో ఉన్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని,వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్,మల్లారం హరీష్,నేదురి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి

ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు

సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల గీతానగర్ జడ్పీ హైస్కూల్లో జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)





విద్యార్థులు పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా, జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలువురు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు? వాటి వినియోగం, వచ్చే ఫలితాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు. ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచి అవగాహన వస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ప్రయోగాలు చేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.సౌర విద్యుత్, పవన విద్యుత్, ధర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ, తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు ,తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ సెంటర్లను సందర్శించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్

వాస్తవం : మంచిర్యాల





శుక్రవారం రోజున జైపూర్ మండల పరిధిలోని వివిధ పోలింగ్ సెంటర్లను పరిశీలించిన,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రానున్న గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా జైపూర్ మండల పరిధి లో గల నర్వ శివ్వారం గ్రామ పంచాయతీ లో గల ఎలక్షన్ పోలింగ్ స్టేషన్ లను సందర్శించి ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణం లో జరిగేట్టు నిర్వహించాలని,ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది....తర్వాత జైపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి,, జైపూర్ పరిధిలో గల జైపూర్,భీమారం, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కి ఎలక్షన్స్ లో పాటించాల్సిన నియమ నిబంధనల గురించి అవగాహన సదస్సు నిర్వహించినారు.ఇట్టి కార్యక్రమం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్,జైపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, శ్రీరాంపూర్ ఇన్స్పెక్టర్ శ్రీలత గారు,జైపూర్ ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సై లు సంతోష్ ,లక్ష్మీప్రసన్న,భీమారం ఎస్సై శ్వేత, పాల్గొన్నారు.

విద్యార్థినిల భద్రతపై

## విద్యసంస్థలలో ప్రత్యేక అవగాహన

రాజన్న సిరిసిల్ల జిల్లా షీ టీమ్




వాస్తవం : గంభీరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సంద్రశిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ,ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్, మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయిఅందులో భాగంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం షీ టీమ్ సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి , వేధింపులకు గురైన వెంటనే 87126 56425 షీ టీమ్‌కి ఫిర్యాదు చేయాలని,ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని,ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ నగర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విగ్రహానికి,పూలమాలలు వేసి,నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు,అనంతరం బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే, గొప్ప సామాజిక, సంఘసంస్కర్త,కుల నిర్మూలన కోసం బడుగు బలహీనవర్గాలు సామాజిక న్యాయం కోసం అందరూ విద్యను అభ్యసించాలని, కుల వివక్ష లేని సమాజం కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప సామాజిక నాయకుడు బడుగు బలహీన వర్గాలు సామాజికంగా,విద్యపరంగా,ఆర్థిక,రాజకీయంగా ఎదగాలని,బీసీలను చైతన్యం చేయాలని నిరంతరం కృషి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ తాజా కౌన్సిలర్లు, బూతగడ్డ సంపత్,తాడూరి శ్రీమన్నారాయణ, నుగిళ్ళ మల్లయ్య,భూషణ వేన సురేష్ గౌడ్,దొడ్డుపల్లి జగదీష్,నంసని శ్రీనివాస్, బూతగడ్డ అజయ్,భీమజు సురేందర్,నక్కు సంతోష్, తిరిగి శ్రీనివాస్ గౌడ్,నాగుల మల్యాల రాజేశం,తదితరులు పాల్గొన్నారు..



# స్త్రీ సాధికారతకు మార్గదర్శకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే

**దళిత సంఘాల అధ్వర్యంలో గజ్వేల్‌లో పూలేకి ఘన నివాళి**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**




బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మహనీయుడికి గజ్వేల్ లో దళిత సంఘాల అధ్వర్యంలో శుక్రవారం నాడు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నా యకులు టీచర్ సత్యనారాయణ, సినియర్ దళిత నాయ కులు అటుకూరి రాములు, పొన్నాల కుమార్, తుమ్మ శ్రీనువాస్, మైస రాములు, దాసరి ఏగొండ స్వామి, బ్యా గరి వేణు, కనకప్రసాద్ మాట్లాడుతూ… దేశం గర్వించే సంఘ సంస్కర్తల్లో పూలే ది ప్రముఖ స్థానమన్నారు. అ ణగారిన వర్గాల్లో వెలుగులు నింపడం కోసం, మహిళల అభ్యున్నతికి, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం చివరిదాకా జ్యోతిరావు పూలే రాజీలేని పోరాటమే చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో విద్య అనే వెలుగును నింపి, సామాజిక అసమానతలపై అలు పెరగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలేఆ యన ఆశయాల సాధనకై కృషి చేద్దామన్నారు. అణగా రిన వర్గాల అభ్యున్నతికి,సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలు వెలకట్టలేనివన్నారు. ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన, రైతుల క ష్టాలను అర్థం చేసుకుని, వారి హక్కుల కోసం పోరా డారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సామా జిక అసమానతలు తొలగించిన క్రాంతిరేఖ లాగా దీన జనుల జీవితాల్లో వెలుగు రేఖ లాగా బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడిన యోధుడి ఆశయ సాధన కొసం ముందుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కనక ప్రసాద్, సింగాటం చంద్రం, బాలేష్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

**వాస్తవం : ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సా ధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వ ర్యంలో మహాత్మ జ్యోతిరావుపూలే 135వ వర్ధంతిని ఘ నంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమా ల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ బహుజనులకు విద్యను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆయన 1827 ఏప్రిల్ 11న ప్ర స్తుత పశ్చిమ మహారాష్ట్రలో జన్మించారని ఈయన పూర్తి పేరు మహాత్మ జ్యోతిరావు పూలే, అణిచి వేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారికి సాధికారత కల్పించడంలో ఎంతో కృషి చేసిన సామాజిక సంఘ సంస్కర్త విద్యావేత్త పూలే అని కొని యాడారు. హక్కుల కోసం పోరాడి తన జీవితాన్ని అం కితం చేశాడని ఈ సందర్భంగా అన్నారు. ఆది నుంచి కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూనే మహిళా విద్య కోసం ఎ నలేని కృషి చేశాడని స్త్రీలు సమానత్వం పొందాలంటే విద్య తప్పని సరని విశ్వసించి 1948వ సంవత్సరము లో పూణేలో బాలికల కోసం తొలిసారిగా పాఠశాలను స్థాపించారని ఇలా దేశ వ్యాప్తంగా మొత్తం140 పాఠ శాలను ప్రారంభించారని పూలే దంపతులు బాల్య వి వాహాలకు ప్రతికూలంగా ఉంటూనే వితంతు పున ర్వివాహానికి మద్దతుగా నిలిచిన ఘనత వారిదేనని ఈ సందర్భంగా బొల్లి స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ) రాష్ట్ర నాయకులు ధార మధు, వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కాంపల్లి రాజేశం, టి జి పి ఏ జిల్లా నాయకులు సుంచు మల్లేశం, దళిత సంఘ నా యకులు ఇరుగురాల రాజనర్సు, సిలుముల రాజ మల్ల య్య, దూడ లచ్చయ్య, బహుజన నాయకులు గుండా గంగయ్య, మదన్మోహన్, రామగిరి లింగయ్య, ఉప్పులేటి రాజేశం,కాంపల్లి సతీష్,గాజుల నర్సయ్య పాల్గొన్నారు.

# సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను తప్పక పాటించాలి**

**వాస్తవం : వేములవాడ**



సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల మొదటి విడత నామి నేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వ హించే గ్రామ పంచాయతీలు,వార్డులకు నామినేషన్‌ప్రక్రి య ప్రారంభం కావడం జరిగిందని,నామినేషన్ ప్రక్రియ కు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు.వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వట్టెంల, నుకలమర్రి గ్రామలలో ఏర్పాటు చేసిన నామి నేషన్ ప్రక్రియను రూరల్ సిఐ,ఎస్.ఐ లతో కలిసి శు క్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడు తూ….నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ ల పరిధి నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద బిఎన్ ఎస్163 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పం చ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

## శ్రీ అరబిందో కాకతీయ పాఠశాలలో 'ఫుడ్ ఫెస్టివల్'



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అరబిందో కాకతీయ పాఠశా లలో 'ఫుడ్ ఫెస్టివల్'ను ఉత్సాహంగా విద్యార్థులే స్వ యంగా రకరకాల వంటకాలతో పాటు చిరుతిళ్లను తయారుచేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.పులిహోరా, నువ్వుల లడ్డూలు,డబుల్‌కామీటా,మంచూరియా, తది తర వంటకాలు చేశారు.పాఠశాలడైరెక్టర్ మణి నేతృ త్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు,విద్యార్థులు కలిసి వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు.వంటకాలను విద్యార్థులకు వడ్డించగా, అందరి నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు కరుణాకర్ మాట్లాడు తూ విద్యార్థుల్లో సృజనాత్మకత,సంప్రదాయాల పట్ల ఆసక్తి పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ వి రమణ రావు, హెడ్మాస్టర్ సుధాకర్, ఉపాధ్యాయ ఉపా ధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చెన్నూర్‌లో స్థానిక ఎన్నికల ఏర్పాట్లపై మంత్రి**

## డా. జీ. వివేక్ వెంకటస్వామి సమీక్ష



**వాస్తవం : మంచిర్యాల**

స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఖరారు ప్రక్రియలో భాగం గా,కార్మిక గనుల శాఖ మంత్రి డా.జీ.వివేక్ వెంక టస్వామి,శుక్రవారం చెన్నూర్ క్యాంపు కార్యాలయంలో కోటపల్లి మండల నేతలు, పార్టీ కార్యకర్తలతో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మం త్రి వివేక్ వెంకటస్వామి కోటపల్లి సహా పరిసర మం డలాల్లో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికపై సమగ్ర కసరత్తు కొనసాగుతోందని,పార్టీ అభిప్రాయాలను ఆధారంగా తీసుకుని మంచి నాయకత్వాన్ని ముందుకు తీసుకు రావాలని తెలిపారు.పార్టీ కార్యకర్తలు సమన్వయం తో,ఒకటిగా కట్టుగా పనిచేయాలని, రాబోయే ఎన్నిక ల్లో పార్టీ అభ్యర్థులను ఘన విజయం సాధించేలా కృ షి చేయాలని సూచించారు.పార్టీ కోసం కష్టపడే కార్య కర్తలకు ఈ ఎన్నికలు గౌరవం పొందే మంచి అవకా శం అని మంత్రి. వివేక్ వెంకటస్వామి ప్రత్యేకంగా అన్నారు.చెన్నూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం అభివృద్ధిలో ముందుండాలని తాను ఆశిస్తున్నానని,అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉం దని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190



TELTEL/2016/69862

జనం పవర్

తెలుగు దినపత్రిక

# సామాజిక తత్వవేత్త మహాత్మా జ్యోతి రావు పూలే

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి కార్యదర్శి ఎండీ.అన్వర్

మేడిపల్లి : వాస్తవం



శుక్రవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే 135వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో వద్ద జ్యోతి రావ్ పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ.అన్వర్ మాట్లాడుతూ..జ్యోతిరావ్ గోవిందరావు పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటి పేరు పూలేగా మార్పు చెందింది. కుల విధానంలో పూలే బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని వ్యతిరే కించాడు. జ్ఞాన సంపదకు అందరికి అవకాశం ఇవ్వాలని భావించాడు.సమాజంలో సగ భాగం ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలె గట్టిగ నమ్మేవారు.1848 ఆగష్టులో బాలికలకు పాఠశాల స్థాపించి స్త్రీ విద్యను ప్రోత్సాహించాడు.ఈ యొక్క పాఠశాలలో అన్ని కులాలతో పాటు అంటరానివారికి కూడా బోధించేవారు.స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను విమర్శించేవాడు.వితంతు పునర్వివాహాలకు పూలె మద్దతు పలికేవాడు.స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు.1873 సెప్టెంబర్ 24న సత్యశోధక సమాజాన్ని పూలె స్థాపించాడు. పూలెని స్ఫూర్తిగా తీసుకొని ఆయన బాటలో నేటి విద్యార్థి,యువత తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్,మహేష్,ఆకాష్,విక్రమ్, ప్రవీణ్, సంతోష్, శ్రీహరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది
# మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి



జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్ డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దీన్, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్‌కు సన్మానం

మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మేడారం సాయి చంద్, సభ్యులు

వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి చెందిన మేడారం సాయి చందు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు తన క్రిమినల్ కోర్ట్ బారసోసియేషన్ సభ్యులతో కలిసి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ను శాలువలతో సన్మానించడం జరిగింది.ఈ సం దర్భంగా తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ మేడారం సాయి చం దు మాట్లాడుతూ రామగుండం శాసనసభ్యులు రెండవ సారి కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడంతో మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసో సియేషన్ సభ్యులు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిసాన్ రాజ్ చౌహాన్ తో పాటు తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు శాలువాల తో సన్మానించడం జరిగింది. అలాగే రామగుండం అభి వృద్ధి కాంగ్రెస్ ఆత్మవిశ్వాసానికి ప్రతిక రాజ్ ఠాగూర్ నాయకత్వం ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచుతుంది. పార్టీపట్ల ఆయన నిబద్ధత ప్రజల పట్ల అంకితభావం రామగుండం నియోజకవర్గం తాను చేసే అభివృద్ధి కార్యక్రమాలకు వారికి రెండవ సారి అధిష్టానం పట్టం కట్టడం జరిగిందని రాబోయే కాలంలో తాను కాంగ్రెస్ పార్టీని పెద్దపల్లి జిల్లాలో పటిష్టంగా తీర్చి తీర్చగల వ్యక్తి అని అది కాంగ్రెస్ పార్టీకి ఎంతో గొప్ప వరమని తెలం గాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బారాసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కమిటీ సెక్రటరీ మేడారం సాయి చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్, మెట్రో పాలిటన్ క్రిమినల్ కోర్టు అసోసియేషన్ స్పోర్ట్స్



అండ్ కల్చరల్ సెక్రెటరీ మేడారం సాయి చందు, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ హైదరాబాద్ జిల్లా చైర్మన్ కిషన్ రాజ్ చౌహాన్, తెలంగాణ పిసిసి లీగల్ సెల్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి
# విద్యార్థులకు అందుబాటులో తేవాలి

వాస్తవం : శేర్లింగంపల్లి



యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కమిటీకార్యదర్శి సహాయ కార్యదర్శులు ఇస్లావత్ దశరథ్ నాయక్ పల్లె మురలిమియాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకి 2023 సం"లో నూతనంగా 1 కోటి 51 లక్షల రూపాయలతో శిలాఫలకం వేసి దాదాపు మూడు సంవత్సరాల అవుతున్నఇంకా పాఠశాల భవన నిర్మాణం అసంపూర్ణంగా కట్టి వదిలేయడం వల్ల దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో గదులు సరిగ్గా లేకపోవడం వలన ఒక్కొక్క తరగతులలో 70 మంది విద్యార్థులను కూర్చోబెట్టి విద్యార్థులకు చదివించడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు .కావున వెనువెంటనే స్థానిక గౌరవ ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నిన్న సర్వసభ్య సమావేశంలో ప్రతి కార్పొరేషన్ కి 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ చెప్పడం జరిగింది. అందులో కార్పొరేటర్ ప్రియారిటీగా ప్రజా సంక్షేమం అవసరం కొరకు వినియోగించుకోవచ్చు అందులో నుంచి 30 లక్షల రూపాయలు అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న పాఠశాల భవనం పని పూర్తి చేయుటకు కేటాయించాలని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ నాయకత్వం డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉన్న మీ సేవ సెంటర్ ని తొలగించాలి.మంజూరైన ఒక కోటి 51 లక్షల రూపాయలు ఎక్కడ వినియోగించారు పాఠశాల భవనానికి వినియోగిస్తే భవనం అసంపూర్ణంగా ఎందుకుంది అనేది ప్రజలకు సమాధానం డిమాండ్ చేశారు.మియాపూర్ ప్రభుత్వ పాఠశాలను పూర్తిగా నిర్మాణం చేసి ఎక్కడ చదువుతున్న బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) మియాపూర్ కార్యదర్శి వర్గ సభ్యులుకార్యదర్శి వర్గ సభ్యులు యం డి సుల్తానా బేగం, జి శివాని, ఎండి రజ్జియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో

# బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

భూక్యా విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీ తిరుమలగిరి మండల నాయకులు

వాస్తవం : తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి స్థానిక సం స్థల ఎన్నికలల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లను గెలిపించాలని తిరుమలగిరి మండల బి ఆర్ ఎస్ నాయకులు భూక్యా విజయ్ కుమార్ కోరారు. తండా లు, ఆవాస గ్రామాలు అభివృద్ధికి దూరమవుతున్నాయని, స్వయం పాలన కావాలని ముందు చూపుతో ఆలోచించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి,ప్రత్యేక నిధులు కేటాయించిన గొప్ప మార్గదర్శకుదు కే సి ఆర్ అని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా గ్రామాలల్లో చెరువుల మారమ్మత్తులు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీటి సరఫరా, రైతు బంధు, రైతు రుణమాఫీ ఇలా చెప్పుకుంటూ పోతే జరిగిన అభివృద్ధి పనులన్నీ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగాయన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు.పేద ప్రజలకు సంక్షేమ



ఫలాలు అందాలంటే అనేక రకాల పైరవిలు తప్పడం లేవన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ సర్పంచ్, సభ్యుల ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల ఇంచార్జి కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు పై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ వ్యయ పరిశీలకులకు (ఏఈ ఓ)లకు శిక్షణ ఇవ్వగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్, నోడల్ అధికారి శేషాద్రి తో కలిసి మాట్లాడారు.ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్ లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 2,50,000 అని, 5 వేల కంటే తక్కువ



జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 1,50,000 అని వెల్లడించారు.అలాగే 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 30,000 అని తెలిపారు.రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు.ఈ శిక్షణలో డీపీఓ షరీఫుద్దిన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లెళ్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన

# జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



వాస్తవం : తంగళ్లపల్లి

గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెళ్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారి పై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.






# నిర్ణీత గడువులోగా వచ్చిన నామినేషన్లు మాత్రమే స్వీకరించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు సమర్పించే నామినేషన్లను నిర్ణీత గడువులోగా మాత్రమే స్వీకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ, ముత్యంపేట, రెబ్బెనపల్లి, చెల్కగూడ గ్రామాలకు కొర్విచెల్మ గ్రామపంచాయతీ, నెల్కివెంకటాపూర్, వందూర్ గూడ, చింతపల్లి,తానిమడుగు గ్రామాలకు నెల్కివెంకటాపూర్ గ్రామపంచాయతీ, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట గ్రామాలకు ద్వారక గ్రామపంచాయతీ,మ్యాదరిపేట,మామిడిపల్లి,కొత్త మామిడిపల్లి గ్రామాలకు మ్యాదరిపేట గ్రామపంచాయతీ, దండేపల్లి, కర్ణపేట, నర్సాపూర్ గ్రామాలకు దండేపల్లి గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు చేపట్టిన నామినేషన్ స్వీకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 29వ తేదీన సాయంత్రం 5 గంటల లోగా నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో రద్దీ లేకుండా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ నిబంధనలకు లోబడి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో 3 విడతలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మొదటి విడతలో 90 సర్పంచ్,816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించకూడదని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారిని మాత్రమే అనుమతించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని,నామినేషన్ పత్రాల స్వీకరణ,నామినేషన్ల పరిశీలన,అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో కొనసాగుతున్న షెడ్యూల్ తెగల బాలుర సంక్షేమ వసతిగృహం నిర్మాణ పనులను సందర్శించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతకుముందు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి





ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దొడ్డు రకం, సన్న రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను సేకరించి ట్యాబ్ లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# చెక్ పోస్ట్ ల వద్ద అప్రమత్తంగా ఉంటు వాహనాలు తనిఖీ చేయాలి

ఫాజుల్ నగర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖి చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

వాస్తవం : వేములవాడ



గ్రామపంచాయతి సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల సందర్బంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్లను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్ లకు ప్రలోభ పెట్టడానికి డబ్బులు,మద్యం,ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జిల్లా ఎస్పీ మహేష్ బి గితే వెంట వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఆకస్మిక తనిఖీ చేసిన

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణిశ్రీ

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ



పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా,వి.వాణిశ్రీ పెద్దపల్లి పట్టణం లో రీనివల్,రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రైవేట్ ఆసుపత్రులను సాయి వంశీ హాస్పిటల్,ప్రణీత్ పిల్లల హాస్పిటల్,శ్రీ రాజ రాజేశ్వరి డయాగ్నొస్టిక్ లను తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రికార్డ్స్, రిపోర్ట్స్,కేసు చీట్స్ లను పరిశీలించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ బయో మెడికల్ వేస్టేజ్ మేనేజ్ మెంట్ రూల్స్ ప్రకారం నిర్వహించాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లో నమోదు అయిన ప్రకారం బెడ్ స్ట్రెంత్ ఉండాలి అని, లేనిచో బయో మెడికల్ వేస్టేజ్ ఎక్కువ వస్తుంది, సరి పోయే స్టాఫ్ ఉండదు, నిబంధనలకు విరుద్ధము,అట్టి వాటి పైన చర్యలు తీసుకుంటాం అని అన్నారు.సిబ్బందికి కంటిన్యూ యింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని సూచించారు. టారిఫ్ బోర్డు లోని ధరల ప్రకారం ఫీజు తీసుకోవాలి అని అన్నారు. రెన్యువల్ తేది కి 3 నెలల ముందే దరఖాస్తు సమర్పించాలి అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ఆరోగ్య ఫెసిలిటీస్ నడుపకూడదు అని అన్నారు.రిజిస్ట్రేషన్ లేని వాటికి పెనాల్టీ విధించ బడును అని అన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుక



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో పూలే – అంబేద్కర్ చౌరస్తాలో సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్ సభా అధ్యక్షతలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ బహుజన మేధావి మహాత్మ జ్యోతిరావు పూలే అని 18వ శతాబ్దంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళలకు చదువు కావాలని ఆనాటి బ్రిటిష్ వారికి వినతి పత్రం ఇచ్చి బహుజనులందరికి చదువును అందించిన చరిత్ర సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు. జ్యోతి రావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా ఇప్పుడు అందివచ్చిన బీసీ ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్రంలో బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీల పట్ల, బహుజనుల పట్ల అవలంబిస్తున్న వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రతరం చేసి బీసీలు వారి రిజర్వేషన్ను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం లో అధికారం ఉన్న బిజెపి ప్రభుత్వం రాబోయే పార్లమెంటు సమావేశాల్లో కచ్చితంగా రాజ్యాంగ సవరణ చేసి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలను కలుపుకొని బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ వర్తింపజేసే విధంగా చట్టం చేయాలని, లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల మాజీ ఎంపీ పి కొమ్మినేని సతీష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రబు, సామాజిక మహిళా నాయకురాలు కొత్తగట్టు లలిత, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ, రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న, పులి మామిడి బిక్షం, యాదవ సంఘం నాయకులు కడెం మల్లయ్య, మైనార్టీ సంఘం నాయకులు ఎండి ఖాసిం, తిరుమలగిరి మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల శ్రీనివాస్, మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి చేను శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం, మున్నూరు కాపు సంఘం నాయకుడు పసునూరి శ్రీనివాస్, బలిజ సంఘం నాయకుడు ఆరాణి సోమరాజు, పద్మశాలి సంఘం నాయకులు మద్దూరి రాములు, వైట్ల మురళి, దుస్సా రామ్మూర్తి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జంపాల బిక్షం, జంపాల రాజు, గుండెపురి సోమన్న, గిరిజన సంఘం నాయకులు భూక్య విజయ్ కుమార్ నాయక్, యాదవ సంఘం నాయకులు పయ్యాముల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదరబోయిన ఉప్పలయ్య, గౌడ సంఘం నాయకులు ఉపేందర్ గౌడ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య, కందుకూరి కొండయ్య, కందుకూరి రవి, ప్రగతిశీల మహిళా నాయకురాలు మారసాని చంద్రకళ, జానీ బేగం, చాగంటి నరసమ్మ, రహిమతి, దాసరి లక్ష్మి, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి సోమేష్, కందుకూరి సన్నీ, సూర్యాపేట జిల్లా మైనార్టీ నాయకులు మస్తాన్ భాయ్, చాంద్ పాషా, రహీం మేస్త్రి, బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా మీడియా ఇన్చార్జ్ ఎల్సోజు దీన్దయాల్, సామాజిక ఉద్యమకారులు పోరెల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో మాజీ నక్సలైట్

# బల్లెపు నర్సయ్య దారుణ హత్య

వాస్తవం : తంగళ్ళపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండి లచ్చపేటకు చెందిన బల్లెపు నర్సయ్య అనే మాజీ నక్సలైట్ దారుణహత్యకు గురయ్యాడు. ఓ యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో నర్సయ్య గతంలో తాను ఎందరినో చంపినట్లు పేర్లతో సహా వెల్లడించడంతో ఈ ఘటన చోటుచేసుకుందని సమాచారం. నర్సయ్య తన తండ్రి ని చంపినట్లుగా నిర్ధారణకు వచ్చిన జగిత్యాలకు చెం దిన జక్కుల సంతోష్ పగతో రగిలిపోయాడు. సంతోష్ పథకం ప్రకారం నర్సయ్యను సిరిసిల్ల సమీపంలోని అ గ్రహారం గుట్టలకు పిలిపించి హతమార్చాడని విశ్వాస నీయ సమాచారం.హత్య అనంతరం జక్కుల సంతోష్ జగిత్యాల పోలీసులకు లొంగిపోయాడు.పాత కక్షలు, ప్రతీకారం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసు లు ప్రాథమికంగా గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాధితులకు లక్ష రూపాయలు అందజేత





వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన,నాగులతిరుపతి,ఎల్లారెడ్డిపేట ప్యాసింజర్ ఆటోను గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని నాగుల తిరుపతి నడుపుతున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోగా తలకు బలమైన గాయాలై చనిపోగా, ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. గత సంవత్సరం జిల్లా,ఎస్పీ  మండలంలోని అందరూ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి 200/- రూపాయల ఇన్సూరెన్స్ చేయించగా,ఈ రోజున నాగుల తిరుపతి కుటుంబ సభ్యులకు 1,00,000/- రూపాయల చెక్కును ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్ గౌడ్ ,ఎస్సై కే.రాహుల్ రెడ్డి. అందజేసినారు.బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ డిపార్ట్మెంట్ కి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సిఐ,మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్ర తి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ,ఇన్సూ రెన్స్ ఉండాలని తెలిపినారు.

## ఆర్ ఓ కేంద్రాలు,ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ లను

## తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలు,ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ లను జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి,వట్టిమల్ల ఆర్ఓ కేంద్రాలు,ఫాజుల్ నగర్ ఎస్ ఎస్ టీ,రుద్రంగి ఆర్ఓ,ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు.ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ల్లో రికార్డ్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి,ఎంపీడీఓలు నటరాజ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి నయవంచన

42 అని నమ్మబలికి 17 శాతానికి పరిమితం చేసిన కాంగ్రెస్: సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్

బీసీలను నమ్మించి నయవంచన చేయడంలో కాంగ్రెస్ పార్టీ దిట్ట అని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల కుట్ర పై ప్రజలను చైతన్య పరిచేందుకు శుక్రవారం మణికొండ పరిధిలో బైక్ ర్యాలీని నిర్వహించామని ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా సీతారాం మాట్లాడుతూ... బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ బీసీలకు 24 శాతం రిజర్వేషన్లను కల్పించారని చెప్పుకొచ్చారు. 24 శాతం సరిపోదని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ పేరుతో 42 శాతం కల్పిస్తామ ని ప్రగల్బాలు పలికిందని అన్నారు. తీరా ఇప్పుడేమో రిజర్వేషన్లను కేవలం 17 శాతానికి పరిమితం చేయడం తో కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా బట్టబయలైందన్నారు.



కాంగ్రెస్ బీసీల వ్యతిరేక ధోరణిని ప్రజలకువివరిం చడానికి బిఆర్ఎస్ నాయకులం అంతా కలిసికట్టుగా బ ైక్ ర్యాలీని నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత తరుణం లో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ కు దిమ్మతిరిగే విధంగా బీసీలు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. స్థానిక ప్రజలు సంఘీభావం తెలుపుతూ బైక్ ర్యాలీలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ రా వు,పి.బాబు,శ్రీకాంత్,కిరణ్,విఠల్,మల్లేష్,భానుచం ద ర్,సుమనలిని,మల్యాద్రి నాయుడు,నరేష్,సంతోష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయం అయిపోతుందనే గ్రామపంచాయతీ ఎన్నికలు

సిద్దిపేట జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

గత 2 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ ఎన్నికలు ని ర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిం చిందని కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 3 వేల కోట్లు ని ధులు వచ్చే సమయం అయిపోతుందనే ఉద్దేశంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలను ఆగమేఘాల మీద రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడానికి పూనుకుందని బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి ఆరోపించారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం మండల బీజేపీ గ్రామీణ అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిద్దిపేట జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నా బాద్ ఎన్నికల ఇన్చార్జి లక్కిరెడ్డి తిరుమల ముఖ్య అతి థులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ%% 2 సంవత్సరాలుగా తెలంగాణలో గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో అభివృద్ధి, పారిశుధ్యం కుంటుపడిందని, అ ధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం గ్రా మాలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. హు స్నాబాద్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి బండి సం జయ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంచే సిద్దిపేట-హుస్నాబాద్ హైవే కు మరియు గ్రామీణ ప్రాంతాలలో



రెండు వరుసల రోడ్లకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. బీజేపీ కేంద్రంలో ఏర్పాటయిన నాటి నుండి ఉచితంగా పేద ప్రజలకు బియ్యం అందిస్తుందని, అందులో కేజీకి రూ.35 లకు గాను రూ.33 కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని కేవలం రూ. 2 మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని తెలియజేశారు. ప్రతి గ్రామంలో వైకుంఠ ధామాలు నిర్మించిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లో, ప్రతి తండాలో, ప్రతి గ్రామ పంచాయతీలో బీజేపీ పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారని ఏకగ్రీవంగా బీజేపీ అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే గ్రామానికి కేంద్ర ప్రభు త్వంతో రూ.10 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామాలలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు వెల్దండి రాజేంద్రప్రసాద్, బొమ్మగాని సతీష్, కుంట మల్లయ్య, పూదరి కిష్టయ్య, బైరి అరుణ్, శ్రీనివాస్, వెల్దె శ్రీనివాస్, ఇటికాల కుమారస్వామి, కొలిపాక కిరణ్, పిట్టల సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డ డివిజన్‌లో ఉత్తరంను

# అందజేసిన ఎర్రగడ్డ బిజెపి నాయకులు



వాస్తవం : జూబ్లీహిల్స్

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ లో ఉన్న అన్ని గవర్నమెంట్ స్కూల్ లో చదువుతున్న టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ఫీస్ కట్టారు ఆ విధంగా కట్టిన ఉత్తరంని ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న గవర్నమెంట్ స్కూల్ లో పదవ తరగతి క్లాస్ విద్యార్థుల సమక్షంలో స్కూల్ యాజమాన్యం కి అందచేశారు ఎర్రగడ్డ డివిజన్ బిజెపి అధ్యక్షులు బొట్ల విజయకుమార్,జిల్లా సోషల్ మీ డియా ఇన్చార్జ్ గణేష్.ఈ అందచేత కార్యక్రమంలో బిజె పి సీనియర్ నాయకులు నాగేష్,జిల్లా కౌన్సిల్ మెం బర్ రాజేష్,ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ దీపక్,డి విజన్ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ యాదవ్,రీనాపాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ

భారీగా హాజరైన భక్తులు



వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని బృందావన్ కాలనీలో అయ్యప్ప మహా పడిపూజ కన్నుల పండు గగా జరిగింది. భక్తులు బసవ సత్య ప్రకాష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పడిపూజ మహా ఘనంగా జరిగింది వేలాదిమంది భక్తులు హాజరు కాగా అయ్య ప్ప భక్తి పాటలు భజనలతో బృందావన్ కాలనీ ప్రాం తం దద్దరిల్లిపోయింది. రంగురంగుల విద్యుత్ దీపా లతో ఆర్కెస్ట్రా పాటలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన డెకరేషన్లతో అయ్యప్ప మహా పడిపూజ దేదీప్య మానంగా ఘనంగా జరిగింది.అర్ధరాత్రి వరకు జరిగిన పడిపూజలో వందలాదిమంది భక్తులు హాజరై తీర్థ ప్ర సాదాలు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగాధర్ శర్మ, దే వరశెట్టి సంతోష్, మాజీ ఎంపీపీ రామా గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున గుప్తా, మూడవ వాడు టిఆర్ఎస్ యువ జన నాయకులు జిన్నా విజయకుమార్, బృందావన్ కాలనీ భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఎక్కిన యువకుడు



వాస్తవం : మంచిర్యాల

జైపూర్ మండల కేంద్రంలో ఉన్న సెల్ అవర్ ని శు క్రవారం రోజున జైపూర్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అనే వ్యక్తి మద్యం మత్తులో సెల్ టవర్ ఎక్కి హంగామా సృష్టించాడు ఈ విషయాన్ని తెలుసు కున్న జైపూర్ ఎస్ఐ శ్రీధర్ వెంటనే సంఘటన స్థలా నికి చేరుకొని సెల్ టవర్ మీద ఉన్న మహమ్మద్ తో సెల్ ఫోన్ ద్వారా పలుమార్లు మాట్లాడి తనని బుజ్జ గించి సెల్ టవర్ నుండి కిందికి దిగే విధంగా విశ్వ ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బాధితుడు మా ట్లాడుతూ 30 ఏళ్ల నుండి మండల కేంద్రంలో పేద రికంలో ఉంటున్నామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కాంగ్రెస్ నాయకులు తనకు అన్యాయం చేశారని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధ ర్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయరా దని ఏదైనా సమస్య ఉంటే సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని ప్రభుత్వం అందరికీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అం దజేస్తారని తెలియజేశారు సంఘటన స్థలం దగ్గరికి జైపూర్ తహసిల్దార్ వనజా రెడ్డి చేరుకొని బాధితులతో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తా నని అన్నారు.

SRK
GREEN ENERGY

# మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు ఎనలేనివి

ఆర్. కృష్ణయ్య
వాస్తవం : రాజేంద్రనగర్



సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వ ర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిరావు పూలే 135 వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పా ల్గొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి మహానీయుడు మహాత్మా జ్యోతి రావు పూలే ఎంతో కృషి చేశారన్నారు. సాంఘిక దురా చారాలను రూపుమాపేందుకు చేసిన పోరాటాలను కొని యాడారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పూలే ముందుకు సాగారన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. మహాత్మా పూలే చూపి న మార్గంలో తాను ఉద్యమాలు చేశానని తెలిపారు. ఈ ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో విద్య విక సించిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిశెట్టి ఆనంద్ మాట్లాడుతూ... స్వాతం త్రం వచ్చి ఇన్నేళ్లయిన బడుగు బలహీన వర్గాల ప్రజలు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం, కృష్ణమోహన్‌రావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కవ్వ గూడెం హరినాథ్, వి. జ్ఞానేశ్వర్, రామ్మోహన్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బా పూలే

సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి
హుస్నాబాద్‌లో ఘనంగా మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి
వాస్తవం : సిద్దిపేట జిల్లా ప్రతినిధి



అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అ ని సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌర స్తాలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బా పులే 135 వ వర్ధంతికార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షత వహించగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి మా ట్లాడారు. జ్యోతి బా పులే అట్టడుగు వర్గాలకు విద్య ను అందించడము, వితంతువుల, అనాథ పిల్లలను చేరదీసి విద్యా బుద్ధులను నేర్పించడం, బాలికలకు పాఠశాలలను నెలకొల్పారని కొనియాడారు. మహాత్మా జ్యోతి బా పులే ఆశయాలను ముందుకు తీసుకొని పోవాలని ఈ సంద ర్భంగా యువతకు పిలుపునిచ్చారు. సింగిల్ విండో చైర్మ న్ బోలి శెట్టి శివయ్య మాట్లాడుతూ... సమాజం లో అత్యధిక జనాభా ఉన్న బీసీ లకు అన్ని రంగాలలో అ న్యాయం జరుగుతుందని, ఈ వర్గాల ప్రజలు ఉద్యమిం చడం ద్వారా మాత్రమే సాధించుకోవచ్చునని, ఆ వైపుగా పయనించాలని అన్నారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిత్తారి రవీందర్ మాట్లాడుతూ.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్స్ కాంగ్రెస్ పార్టీ ఇవ్వడానికి ముం దున్నదని, కాని కేంద్రం సహకరించడం లేదని , కేం ద్రం పై పోరు జరుపాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, సీపీఐ నాయకులు కో హెడ కొమురయ్య, జేఏసీ నాయకులు నాంపల్లి సమ్మ య్య, కోదూరి శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు మైదాంశెట్టి వీరన్న, కోమటి సత్యనారాయణ, వడ్డేపల్లి వెంకటరమణ, బత్తుల రవి, వల్లపు రాజు, గట్టు రాములు, గురాల సంజీ వరెడ్డి, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.






లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి



వాస్తవం : రామగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వారి వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక స్మారక వేడు కలు ఘనంగా నిర్వహించారు. సెంటినరీ కాలనీ ప్రధా న చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూ లే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవి తాంతం సేవ చేసిన మహానీయుడు. ఆయన సూత్రా లు, భావాలు నేటికీ సమాజానికి మార్గదర్శకం అని తె లిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, డైరెక్టర్ గం ట వెంకటరమణ రెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్, అసం తిరుపతి, ఓద్నాల రాధా కృష్ణ, రామిళ్ల క్రిష్ణ, క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, యువత, సమాజ సేవకులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎ డ్ల మల్లేశం అనారోగ్య సమస్యల వలన అత్యవసర చి కిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వి ప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసు పత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూప్రభుత్వం నుం డి రూ 1,50,000 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు. కాగా ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలేకు నివాళులు



వాస్తవం : రాజేంద్రనగర్

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా నివా ళులర్పించిన మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు. శుక్రవారం పూలే 135వ వర్ధంతి సందర్భం గా రాజేంద్రనగర్ లోని ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాజేంద్రన గర్ సర్కిల్ మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, కమిటీ సభ్యులు.

కేసీఆర్ తెగింపు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడని పట్టుదల, ఉవ్వెత్తున రగులుతున్న తెలంగాణ ఉద్యమానికి ఢిల్లీ వణికింది. ఫలితంగా నాటి కేంద్ర హోంమంత్రి చిదంబరం 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నాం' అని ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యవాదుల రాజీ నామాలతో మళ్లీ మొదటికి వచ్చినా.. ఢిల్లీ పెద్దలు యూటర్న్ తీసుకున్నా.. తెలంగాణ ప్రజలు పట్టు వదలలేదు. తప్పనిసరి పరిస్థితిలో తెలంగాణ ఏ ర్పాటు ప్రక్రియను పూర్తిచేసింది. 2014 జూన్ 2ను తెలంగాణ ఆవిర్భావ దినంగా ప్రకటించింది. ఇలా తెలంగాణ నిలిచి, గెలిచేందుకు దీక్షా దివస్ దారిచూపింది.

## తెలంగాణ సాధనను

# మలుపు తిప్పిన రోజు





**'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో'**

**కేసీఆర్ ఆమరణ దీక్షకు నేటితో 16 ఏండ్లు పూర్తి**

**తెలంగాణ నలుదిక్కులను ఏకం చేసిన దీక్షాదివస్**

**11 రోజుల కఠోర దీక్షకు దక్కిన 'ప్రత్యేక' ఫలం**

**నేడు దీక్షాదివస్‌కు ఊరూరా బీఆర్ఎస్ ఏర్పాట్లు**

**గులాబీ జెండాలు, కేసీఆర్ ఫ్లెక్సీలతో అలంకరణ**

తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు సాగిన కేసీఆర్ ఆమరణ దీక్ష దిగంతాలను ఏకంచేసింది. స్వరాష్ట్ర చరిత్రలో అజరామరఘట్టంగా నిలిచిపోయింది.

తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులపాటు సాగిన కేసీఆర్ ఆమరణ దీక్ష దిగంతాలను ఏకంచేసింది. స్వరాష్ట్ర చరిత్రలో అజరామరఘట్టంగా నిలిచిపోయింది. కేంద్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్‌కు కేసీఆర్ దీక్ష తెలంగాణను ఇవ్వక తప్పని అనివార్యతను సృష్టించింది. తెలంగాణ సాధన కోసం సిద్దిపేటలో ఆమరణ దీక్ష చేపడుతున్నట్టు ఉద్యమసారథి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. 2009 నవంబర్ 28న హైదరాబాద్ నుంచి బయలుదేరి కరీంనగర్‌కు చేరుకున్నారు. రాత్రి అక్కడే బసచేశారు. 29వ తేదీన 'జై తెలంగాణ' నినాదాలతో తెల్లారింది. కరీంనగర్ పట్టణాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో కేసీఆర్ ఇంటి నుంచి బయలుదేరేందుకు సిద్ధమయ్యారు. పోలీసులు కేసీఆర్‌ను చుట్టుముట్టారు. ఉద్యమశ్రేణులు వలయాలు.. వలయాలుగా కేసీఆర్‌కు రక్షణ కవచంగా నిలిచి పోలీసులను ప్రతిఘటించాయి. దీంతో తాత్కాలికంగా పోలీసులు వెనక్కితగ్గారు. సిద్దిపేటలోని ఆమరణ నిరాహార దీక్షాస్థలికి వేలాది మంది ఉద్యమకారులు కరీంనగర్ నుంచి కేసీఆర్ వెంట



నడిచేందుకు సిద్ధమయ్యారు. ఎక్కడివారిని అక్కడే కట్టడి చేసేందుకు పోలీసులు వారి వాహనాల టైర్లలో గాలి తీసేశారు. హైదరాబాద్, వరంగల్ వైపు నుంచి వచ్చే వందలాది వాహనాలను అలుగునూర్ చౌరస్తాలో నిలిపివేశారు. వేలాది మందిని దారిమళ్లించారు. అలుగునూర్ చౌరస్తాలో మూడు చెక్‌పోస్టులు పెట్టిమరీ పోలీసులు రోడ్లను బ్లాక్ చేశారు. బ్రిడ్జి ముందు రెండు చెక్‌పోస్టులు పెట్టి కార్యకర్తలు, నాయకుల వాహనాలను కట్టడి చేశారు. కేసీఆర్ ఇంటి నుంచి అలుగునూర్ చౌరస్తా వరకు ఉన్నది 4 కిలోమీటర్లే. రోడ్డంతటినీ



పోలీసులు బ్లాక్ చేశారు. ఆ తర్వాత తమ ప్లాన్‌ను అమలు చేశారు. కరీంనగర్ పట్టణంలో ఎడమ వైపు ఉన్న కేసీఆర్ కాన్వాయ్‌ను సుభాష్‌నగర్‌లో కుడివైపునకు మళ్లించారు. అన్ని వాహనాలను పక్కకు తప్పించి ఓవర్‌టేక్ చేసి కేసీఆర్ వాహనంతోపాటు పోలీసు సిబ్బంది వాహనాలను మానేరు వంతెన దాటించారు. కేవలం రెండు వెహికిల్స్, ఆ తరువాత కేసీఆర్ వాహనం, ఆ వెనుక పోలీసు వాహనాలు మాత్రమే ఉన్నాయి. అలుగునూర్ చౌరస్తా నుంచి కేసీఆర్‌ను అరెస్టు చేసి బస్సులో ఎక్కించిన తర్వాత, ముందు వెనుకా పదుల సంఖ్యలో పోలీసు వాహనాలు బయల్దేరాయి. దారిపొడవునా 'ఇంకో రెండు గంటల వరకు రోడ్ల మీద మరోవాహనం నడవడానికి వీల్లేదు. రోడ్లకు ఇరువైపులా ఒక్క మనిషి ఉండటానికి వీల్లేదు' అని అన్ని పోలీస్ స్టేషన్లకు స్టేట్ హెడ్ క్వార్టర్స్ నుంచి వైర్‌లెస్ మెసేజ్ వెళ్లింది. అంతే.. రోడ్లన్నీ నిర్మానుష్యం. 'సిద్దిపేట ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తున్న కేసీఆర్‌ను పోలీసులు అరెస్టు చేశారు' అనే విషయం తెలంగాణ అంతటా దావానంలా వ్యాపించింది. కరీంనగర్, వరంగల్ రహదారి క్షణాల్లో వందలాది మంది రోడ్లు ఎక్కేందుకు సిద్ధం అవుతున్నారనే విషయం తెలుసుకొని ముందే వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పోలీసులు రోడ్లకు ఇరువైపులా రోప్‌పార్టీలతో కంట్రోల్ చేశారు. కేసీఆర్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ హసన్‌పర్తికి చేరువలో ఉందనగానే కాకతీయ విశ్వవిద్యాలయం, ఎస్డీఎల్‌సీఈ, గేట్లకు తాళాలు వేశారు. బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, కేసీఆర్‌ను వరంగల్ కోర్టులో హాజరుపరిచి వరంగల్ సెంట్రల్ జైలుకు తరలిస్తారని లీకు ఇచ్చారు. దీంతో వందలాది మంది ఉద్యమకారులు వరంగల్ కోర్టు ముందు, సెంట్రల్ జైల్ ముందుకు చేరిపోయారు. అయితే కేసీఆర్‌ను అరెస్టు చేసిన ఆక్టోపస్ పోలీసులకు ఆయనను ఎక్కడికి తీసుకెళ్లాలి? అనే విషయంలో స్పష్టతలేదు. కేసీఆర్ వాహనం అలుగునూర్ చౌరస్తాకు చేరగానే రెప్పపాటులో పోలీసులు వెహికల్‌లో ఉన్న కేసీఆర్‌ను కిందికి దింపారు. పోలీసులను కేసీఆర్ ప్రతిఘటించారు. 'కదిలే సమస్యే లేదు.. నన్ను సిద్దిపేటకు వెళ్లనీయండి. లేదంటే ఇక్కడే దీక్షకు దిగుతా' అని కేసీఆర్ రోడ్డుమీదే బైఠాయించారు. దారికి ఇరువైపులా ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్దపెట్టున 'జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ నినాదాలు ప్రారంభించారు. తమ నాయకుడిని పోలీసుల చెర నుంచి విడిపించేందుకు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే ప్రొఫెసర్ జయశంకర్‌కు కాలికి స్వల్ప గాయమైంది. దీంతో పోలీసులు నాటకీయంగా వ్యవహరించారు. జయశంకర్‌ను అక్కడే విడిచిపెట్టి కేసీఆర్, నాయిని నర్సింహారెడ్డి, విజయరామారావు, కెప్టెన్ లక్ష్మీకాంతారావు, కన్నెబోయిన రాజయ్యయాదవ్‌ను విక్షణా రహితంగా బస్సులో పడేశారు. అక్కడి నుంచి బస్సు బయలుదేరింది. కేసీఆర్ బస్సు ఉన్న వాహన శ్రేణి మెరుపువేగంతో రోడ్ల మీద పరుగులు తీస్తూ, కేయూ ఎస్డీఎల్సీ దగ్గర ప్రొఫెసర్ బియ్యాల జనార్దన్‌రావు విగ్రహం నుంచి 100 ఫీట్‌రోడ్ వైపు మళ్లింది. ఫాతిమా సెంటర్ నుంచి కాజీపేట మీదుగా హైదరాబాద్‌కు తీసుకెళుతున్నారని ప్రచారం చేశారు. ఆ తర్వాత కడిపికొండ భట్టుపల్లి మీదుగా ఉర్సుగుట్ట, నాయుడు పంప్ మీదుగా ఖమ్మం రోడ్, వర్ధన్నపేట, రాయపర్తి మీదుగా తీసుకెళ్లడంతో కేసీఆర్‌ను రాజమండ్రికి లేదా సూర్యాపేటకు తరలిస్తున్నారనే ఊహాగానాలను పథకం ప్రకారం వ్యాప్తిలోకి తెచ్చారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ తొర్రూర్, మరిపెడ మీదుగా ఖమ్మం చేర్చారు. హైదరాబాద్, వరంగల్ అయితే ఉద్యమం తీవ్రరూపు దాలుస్తుందని, ఖమ్మంలో మణుగూరు, కొత్తగూడెం సింగరేణి ఏరియా మినహా పెద్ద ప్రమాదం ఉండదని భావించిన ఉమ్మడి పాలకులు కేసీఆర్‌ను ఖమ్మం తరలించారు. నాటకీయ పరిణామాల మధ్య కేసీఆర్‌ను ఖమ్మం చర్చి కాంపౌడ్‌లోని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీరామమూర్తి నివాసానికి (ఆదివారం కోర్టుకు సెలవు కావడంతో) తీసుకెళ్లారు. పథకం ప్రకారం అప్పటికే ఖమ్మం పోలీస్



స్టేషన్‌లో కేసీఆర్ సహా మిగతా నాయకులపై రాజద్రోహం నేరం కింద కేసు నమోదు చేశారు. కేసీఆర్, ఇతర నేతలకు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో జడ్జి ఇంటి నుంచి నేరుగా ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించి, వైద్య పరీక్షలు చేయించారు. అక్కడి నుంచి దానవాయిగూడెంలో ఉన్న సబ్‌జైల్‌కు తరలించారు. దీంతో పోలీసులు తనను ఎక్కడ (అలుగునూర్ చౌరస్తా) అయితే ముట్టుకున్నారో (అరెస్టు) అక్కడి నుంచే తన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమైందని కేసీఆర్ ప్రకటించారు. ఆమరణదీక్ష చేపట్టిన కేసీఆర్‌ను ఖమ్మం సబ్‌జైల్ నుంచి ఖమ్మం దవాఖానకు, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. నిమ్స్‌లో ఆరోగ్యం క్షీణిస్తున్నా, డాక్టర్లు హెచ్చరిస్తున్నా.. కేసీఆర్ పచ్చిగంగ కూడా ముట్టలేదు. ప్రాణంపోయినా సరే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే తీరుతానని శపథం పట్టారు. మరోవైపు, నవంబర్ 29వ తేదీ నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజులు తెలంగాణ అగ్నిగుండమైంది. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులను ప్రజలు తిరగనీయని అనివార్యతను తెలంగాణ సృష్టించింది. కేసీఆర్ తెగింపు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడని పట్టుదల, ఉవ్వెత్తున రగులుతున్న తెలంగాణ ఉద్యమానికి ఢిల్లీ వణికింది. ఫలితంగా నాటి కేంద్ర హోంమంత్రి చిదంబరం 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నాం' అని ప్రకటించారు. ఆ తర్వాత సమైక్యవాదుల రాజీనామాలతో మళ్లీ మొదటికి వచ్చినా.. ఢిల్లీ పెద్దలు యూటర్న్ తీసుకున్నా.. తెలంగాణ ప్రజలు పట్టు వదలలేదు. తప్పనిసరి పరిస్థితిలో తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను పూర్తిచేసింది. 2014 జూన్ 2ను తెలంగాణ ఆవిర్భావ దినంగా ప్రకటించింది. ఇలా తెలంగాణ నిలిచి, గెలిచేందుకు దీక్షా దివస్ దారిచూపింది.

### ఊరూరా దీక్షాదివస్.. ఉద్యమస్ఫూర్తితో నిర్వహించేందుకు సిద్ధం

'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో' అనే నినాదం ఇచ్చి, తడారిపోతున్న ఉద్యమ జ్వాలను ఉవ్వెత్తున రగిలించి నేటికి పదహారేండ్లు. 11 రోజుల కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఫలించి, కేంద్రం దిగివచ్చి డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు ప్రకటన చేయించిన మరుపురాని రోజు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గతిని మార్చి, చరిత్రను మలుపుతిప్పిన నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను 'దీక్షా దివస్' వేదికగా మరోసారి నెమరేసుకోవాలని గులాబీ దళం సంకల్పించింది. ఈ అపూరుప సందర్భాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది.